జానపద గేయాలలో మహిళల మనస్తత్వం

రావి ప్రేమలత

పల్లె తుఱాది అనుకూలచే మన సుద్దేశము బొందినపుడు జానపద స్త్రీల హృదయాంతరాలనుండి సంగీత, సాహిత్యాలు మేళవించిన పాటలు వెలువడుతాయి. ఈ పాటలలో స్త్రీల వ్యక్తిత్వం హృదయసౌందర్యం, మనస్తత్వం ప్రతిబింబిస్తూ వుంటాయి.

స్త్రీల పాటలలో రచయితల పేర్లు ఉండవు. ఈ పాటలలో వాచకాలు ప్రాముఖ్యం వుంటుంది గాని పాడే వ్యక్తికి గాని, రచించిన వ్యక్తికి గాని ప్రాధాన్యం వుండదు. నేటి నవనాగరిక సమాజంలో కొందరు పురుష పుంగవులు స్త్రీల పేర్లపై రచించిన పేరుప్రఖ్యాతులు గడించినా నాటి జానపద స్త్రీ పేరు మీద మోజుపడదు. పాట పాడినవారికి, విన్న వారికి మోదం ప్రసాదించాలని భగవంతుని నిస్వార్థంగా కోరుకొంటుంది పాట చదివినన్న పల్లెప్రజలలో.

"వన్నెట్టు వారికి విష్ణులోకమూ
పాడినట్టి వారికి బ్రహ్మలోకమూ"

అంటూ.

ప్రబంధాలలో స్త్రీల భౌతిక సౌందర్యం, పలువు విధాలు వర్ణితమయాయి. కాని స్త్రీల పాటలలో హృదయ సౌందర్యం అనేక విధాలుగా సాక్షాత్కరిస్తుంది. కావ్యాలలో, ప్రబంధాలలో వ్యగ్యమైన సాంఘిక, కుటుంబ జీవితం స్త్రీల పాటలలో కన్పట్టుతుంది. స్త్రీల వివిధ దశలు వీరి పాటలలో స్పష్టంగా విదితమవుతాయి. ఈ పాటలలో స్త్రీ కన్యగా, సోదరిగా, ప్రియురాలుగా, గృహిణిగా, మాతృమూర్తిగా గోచరిస్తుంది.

కావ్యాలలో, ప్రబంధాలలో వ్యగ్యమైన సాంఘిక, కుటుంబిక జీవితం స్త్రీల పాటలలో కన్పట్టుతుంది. స్త్రీల వివిధ దశలు వీరి పాటలలో స్పష్టంగా విదితమవుతాయి. ఈ పాటలలో స్త్రీ కన్యగా, సోదరిగా, ప్రియురాలుగా, గృహిణిగా, మాతృమూర్తిగా గోచరిస్తుంది..



జన్మకు సార్థకతనొందినట్లుగా భావిస్తుంది.

ఈ పాటలలో సంతు లేని స్త్రీలు "అమ్మా" అని పిలువడానికి 'ఆడబాల కన్నను నోయమైతిమి' 'అయ్యా' అని పిలువడానికి "మగ బాలుని కన్న నోయమైతిమి, సంతు లేని వారిల్లు కందులు గొట్టిన కళ్లెము, దేవుడులేని దేవస్థలమును తోలును" అని జీవి జీవితం విచారిస్తాం.

జన్మ తరించి పసిపాపను పొందిన తల్లి ఆనందము వర్ణనాతీతము.

"రావచారి యిళ్లల్లో పూపణాలు
పెలుగు
మా యింట అబ్బాయి కన్నుల్ల
పెలుగు"—

అని తన యింటి, కంటి వెలుగుగా కొడుకును పెంచుకొంటుంది.

ఆడపిల్లలు కలవారు పుణ్యాత్ములనీ, పోడశ దానాలలో గొప్పదైన కన్యాదానం చేత పితృదేవతలు కూడ తరిస్తారని సంపర్క స్మృతి పేర్కొంటున్నది. కాని కాల వైపరీత్యం చేత, పరకట్ను దురాచారం చేత ఆడపిల్ల లంటే బెదురు యేర్పడింది.

మొగవార్ని కన్నతల్లి హెజుజూడండి
ఆడవార్ని కన్నావు అమ్ముకున్నావు
మొగవార్ని కన్నావు మొక్కుకున్నావు-

అని మొగపిల్లలను కన్న తల్లిని చూచి అసూయ పడ్తారు. అంత మాత్రాన ఆడపిల్లలను అలుసుగా చూడరు.

యేడ్చేటి అమ్మాయికి యెడ్డాపుపాలు
చిన్న నా అమ్మాయి పుట్టిన్న వాడూ
స్వాతి వానలు గురిసె, సముద్రాల
కడకూ
పాల వానలు గురిసె, బంధువులకెల్లా—

అని తన పాట పుట్టుక బంధువులకు కూడ పంతోషాన్ని కల్గించిందని మురిసిపోతుంది.

తెలుగు వారికి మేనరికంపై మక్కువెక్కువ. అన్నలతో విద్యా మెందుకో వాలని కొడుకు పుట్టగానే పునాది వేస్తుంది తల్లి బాల్యం నుండే మేన మామలంటే గొప్పవారనే భావం బాలునిలో కల్గిస్తుంది.

అబ్బాయి మామలు యెటువంటివారు
నిలువు బొట్టు వారు విద్యోగి వారు
పట్టు పంచెల వారు 'పాగాల వారు
వారు అబ్బాయి మేన మామలు—

అదే పరాయివారైన కూతురి మామగారిని గూర్చి పాడేటప్పుడు హాస్యాన్ని, వెగటాళిని చిలకరించుతుంది.

అమ్మాయి మామలు యెటువంటివారు
చేపల గంపల వద్ద చేయి చాచువారు
గుడ్డి గుర్రానెక్కి గోడాడు వారు
పంది పిల్లానెక్కి పరుగెత్తు వారు

ఎలనాగ మెక్కుతిదే. యా చిన్న
నరుడు.
పెలపెట్టి చేయుంచి. పెలిచి నావిడుడు—

అని ఎదుటివారి చీరల గురించి సొగసుల గురించి ముచ్చటించుకొంటారు. నేటికి క్లబ్బులలో, పేరంటాలలో స్త్రీలమనస్సు యితరుల చీరలపైన, నగలపైన కేంద్రీకృతమై వుంటుంది.

అత్తింట్లో అడుగిడినప్రొత్తకోడలిని కన్నెద్దుకన్ను మిన్నగా సాధుగుణమున్న కొందర త్తగారలు చూచుకుంటారు.

కోయిలలు కోయిలలు అంటారే గాని
కోయిలకు రూపమి ఘోషలే గాని
కోయిల్లు మా యింటి కొత్త కోడల్లు—
రూపములో నాకు కోయిల గొంతున్న
కోడలమ్మను చూచి మురిసి పోతాను
అత్తగారు

గయ్యాళి గుణము కల్గిన అత్తగారు మాత్రం

కోడిలా కోడిలా కొరికి మిమ్మమా
పిచ్చి పాల మీది మిగలేమాదే

నేడి పాల మీది పెన్న లేమాదు
లేనే కుందం మీది తెప్పలేమాదు
నూనె కుందల మీద నుదుసులేమాదు—

అని అరుస్తు పెట్టుతారు. కాలంమారిన కొందరు అత్తగార్లు మనస్తత్వమీనాటికి ఇలాగే ఉన్నది. ఓనిక, శాంత గుణము కలిగిన అతివ అణగి మణగి వుంటుంది. గాని, వోపిక లేని కోడలు అత్తలేని సమయాన భర్తతో,

"వాయి పనుపురాగ నను దెచ్చినావు
సరసుడా మీలల్లి సాధింపు చూడు
ముద్దమనువులాగ నను దెచ్చినావు
ముద్దుడా నీకల్లి మూరివిరుపుహూడు"—

అని "బంధమామకన్న చక్కాని మొగుడా" నాని పొగడి అత్త మామల పోదులేని చేరింట కాపురం పెడుతుంది.

పసిపుంది పిల్లనెత్తుకొని పెంచి పెద్దజేసినా, పల్లెపడతకి పుట్టింటిపైగల ప్రేమ తరగదు.

"రాకేడదామంటె కడలవే కాళ్ళు
దెప్పించె.
ఎలనాగ మెక్కుతిదే. యా చిన్న
నరుడు.
పెలపెట్టి చేయుంచి. పెలిచి నావిడుడు—

అని పుట్టింటి ప్రయాణమంటే ఉప్పొంగిపోతుంది

వెన్నెల్లో పచ్చేది యెవ్వరి బంధమ్మ
నాదేనా పుట్టింటి పూలబంధమ్మ
అరిదుంద్రుని పూదోట అమ్మ నాటిలా
దేవేంద్రుని పూదోట నాదీ పుట్టిల్లు—

అనుపుట్టినింటిని దేవేంద్రుని పూదోటతో పోల్చుచున్న పల్లెస్త్రీ స్వచ్ఛత హృదయం గమం. పెట్టినింటిలో దొంలసంపదవున్నా పుట్టింటి పైనకాసపడడం స్త్రీల సహజ గుణం.

తండ్రి, సోదరుడు, పుత్ర, మరి స్త్రీలను భూషించి సదా అలంకార వస్తువులనివ్వవలెనని యాశ్రపడ్డుడు స్త్రీ ధనమును బలపరచినాడు

"బద్దోనికి దీపంగి నిలుకు బగ్గాయి
బాలునికి పొట్లంగి పాలు పోసి గిన్న
నాకు నల్లచీర నెపుల పన్నె రవికె
పడినిండా బియ్యం. పల్లో కొబ్బరికాయ—
పసు పు కుంకుమ పసు యిచ్చి పంపె
హాయన్న"—

అని పుట్టింటి నుండి తిరిగి వచ్చిన పడత యయుగు పొరుగులకు చెప్పి, చూపెట్టి గర్వపడుతుంది. కాని అన్ని సంపదలు అనుభవిస్తున్న పడిచె అంతు అపేక్షమైన లయాయి. అది పడుచుంటే గృహిణికి కూడా తర్ఫ్వ.

"అదివారము నాడు అమవాస్యనాడు
అన్న యింటికి గిన్న నడుగంగి పోతె
మా పడిన కాంలకు లేదు పొమ్మనెను
మాయన్న పంచివాడు మస్కోరమ్మనెను"

సంసార జీవితాలను అనుభవించి, వయస్సు మీరి వృద్ధాప్యంలోకి అడుగిడిన అతివల మనస్సు పారమార్థికమువైకి మరలుతుంది.

"పాపాలు చేయనేల,
ఈ సంసార మాయలో కూలనేల
రేపు యమదూతలు వచ్చి,
పాపమనక మనను పట్టుకొని
కట్టి కొట్టి తీసుక పోయెదరు.
జీవి వుండగనే భజనసేయుదుము"—

అని భజనలు చేస్తారు. తమవులు కాళ్ళజాలు కావు. మనస్సాలన్నప్పుడే తీర్థయాత్రలు చేసి తరించుదామని నిశ్చయించు కొంటారు.

"మాపటికో రేపటికో మనతమవు కాళ్ళ
జూచి
ఊపిరి ఉండగనే ఒకసారి చూచివత్తుమా
వుంతకీక వితలను నేనించి వత్తుమా
ముల్లైలు మూటలు మోసుక పోదుమా
అకులు పోకలు అర్పించివత్తుమా—"

అని పాటలద్వారా తీర్థయాత్రా విలాసము స్థాపించుకొని నలుగురూ కూడి తీర్థయాత్రలు చేసి పుణ్యాన్ని సాధిస్తారు.

పదం పదంలోను తెనుగుదనం, జాతీయత చిప్పిలే స్త్రీల పాటలను ఎందరు నేకరించినా ఇంకామిగిలేన్నాయి. వాటికి అక్షరరూపం కల్గించడం యువతరం బాధ్యత; విధి.

గ్రంథసమీక్ష

తెలుగులో సాహిత్యవిమర్శ

రచయిత: డాక్టర్ ఎస్. వి. రామారావు. ప్రచురణ: పసిడి ప్రచురణలు, రామమొహల్లా, హైదరాబాదు-29. వెల: మేలుజాతి 20 రూపాలు, సాదా జాతి 15 రూపాలు.

ఆధునిక యుగంలో తదితర రచనా వాఙ్మయ శాఖలవలెనే సాహిత్య విమర్శకూడా ప్రత్యేక ప్రక్రియగా రూపుదిద్దుకొన్నది. తెలుగు సాహితీ రంగంలో ప్రస్తుతకాలాన్ని విమర్శ యుగంగా పేర్కొన్నా అనుచితం కాదేమో: కాని వివిధ రూపాలలో పరివ్యాప్తమైన ఈ విమర్శవాఙ్మయాన్ని సమగ్రపరిచిన గ్రంథాలేవీ మనకాలపరి ఇంతవరకు వెలువడలేదు. డాక్టర్ ఎస్. వి. రామారావు విరచితమైన పరిశోధనా గ్రంథం "తెలుగులో సాహిత్యవిమర్శ" ఈ కొరతను తీర్చగలుగుకున్నదని చెప్పవచ్చు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా (పి.హెచ్.డి) కు పాత్రమైన ఈ సిద్ధాంతగ్రంథంలోని ఎనిమిది ప్రకరణాలలో తెలుగు సాహిత్య విమర్శ క్రమపరిణామ వికాసం శాస్త్రీయంగా, సమగ్రంగా వివేచింపబడింది.

మొదటి రెండు ప్రకరణాలలో విమర్శ స్వభావ స్వరూపాలు, విమర్శకుని ఇక్షణాలు, ప్రాచ్యపాశ్చాత్య విమర్శ సిద్ధాంతాలు వివరింపబడ్డాయి. ప్రముఖమైన ఆంగ్లవిమర్శ సిద్ధాంతాలను పేర్కొని, వానిని భారతీయ సిద్ధాంతాలతో సమన్వయించినతీరు అపూర్వంగా చెప్పదగింది.

అవతరణము, వికాసము, విస్తరణము అను తత్పాతి ప్రకరణాలు ఈ గ్రంథానికి ప్రాణభూతమైన ప్రవాస భాగాలు. కందుకూరి వీరేశలింగం పంతులు గారి "విగ్రహతంత్ర విమర్శనము" (1876) తొలితెలుగు విమర్శనా గ్రంథం అనీ, కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి కృతమైన "వివేకచంద్రిక విమర్శనము" (1896) మొదటి నవలా విమర్శ అనీ రామారావు గారి పరిశోధన ద్వారా వెల్లడయిన సూత్రాంశాలు. విమర్శ ప్రక్రియ వికాసానికి కట్టుమంచి మార్గదర్శకులు కాగా, విశ్వనాథ దాని పరిణతికి మిక్కిలి పరిమించారు. ఇటీవలే దివంగతులైన విశ్వనాథ సత్యనారాయణ గారి విమర్శల వైశిష్ట్యం ఇందలి వికాస ప్రకరణంలో సమగ్రపరిశీలనగా, సాధికారికంగా సమాలోచింపబడింది. సాహిత్య చరిత్రలు, పీఠికలు, వ్యాఖ్యానాలు మున్నగు వివిధ శాఖలలో కొనసాగిన విమర్శ విస్తరణ ప్రకరణం సమీక్షింపబడింది.

ఈ గ్రంథం అముద్రితంగా ప్రొఫెసర్ సి. నారాయణరెడ్డి గారు సుడిపి నట్లుగా సద్విమర్శకునికి కావలసిన సమీక్షణ, సందర్భశక్తులు ఈ రచయితకున్నాయి. విషయ స్పష్టత, సరళ సుందర శైలితో కూడిన 300 పుటల ఈ గ్రంథం అమూలాగ్రమూ పఠనీయంగా వుంది.

"పునర్వసు"



"అమ్మయ్య శారదా! కాస్త నాకళ్ళ తోటిలా పట్రా తల్లీ", పైపంట పట్టుకొని చెప్పులు తొడుక్కుంటూ, పిలిచాడు పరంధామయ్యగారు.

"అవుస్తున్నా నాన్నా" అంటూ కళ్ళజోడు తీసుకువచ్చి తండ్రికి అందించింది శారద. ఆయన నవ్వుతూ అందం చూస్తూ "మళ్ళీ స్కూలుకేనా నాన్నా?"

"అవునమ్మా"

"మొన్ననే వెళ్ళావుగదానన్నా"

"మ్యాలమ్మా వెళ్ళకపోతే ఎలాగ? నాలుగు సార్లు తిరిగితేగాని ఏవనీకాదీ రోజుల్లో, ఆడిట్రుసమ్మా మళ్ళీ ప్రయాణం కాకి పట్టేయాలిగదా! అలుసేసుకో తల్లీ!" అంటూ నడుం అరిగిపోయి అవసాన దశలో ఉన్న కిర్రు చెప్పుల సిద్ధుకుంటూ బయట దేరాడాయన.

"ఎక్కడికి మామయ్యా? మళ్ళీ స్కూలుకేనా?" ప్రశ్నించాడు. అప్పుడే గుమ్మంలోనికి అడుగు పెడుతున్న రామం.

"అడిగావు! ఒరేయ్ ఎక్కడికైనా వెళుతున్నపుడు ఎక్కడికి అని అడగవద్దని ఎన్నిసార్లు చెప్పాను" నవ్వుతూ వెనక్కితిరిగి చెప్పులు వదిలి పడక కుర్చీలోవాలాడాయన.

"అయ్య బాబోయ్! ఇదేం దాదస్తం మామయ్యా! మొన్ననే జ్వరం నుండి లేచావు. అప్పుడే ఎక్కడికో బయలుదేరావేమిటని అడిగాను కాని", అన్నాడు కోపం నటిస్తూ.

"అలా చెప్పు రామం. ఎన్నిసార్లు చెప్పినా మనకు ఆరోగ్యం గురించి అసలు పట్టించుకోరు. మొన్ననే వెళ్ళారు. ఈ రెండురోజులలోనే కాంక్షన్ చేసి ఉంచుతారంటావా" దాదాపు ధ్వనించింది శారద గొంతు.

"అబ్బ ఎందుకు మామయ్యా? అన్ని సార్లు తిరగడం" నవ్వుతూ అన్నాడు రామం.

"నువ్వంతా చెప్పకు! నాపాట్లు మీకేం తెలుస్తాయి. అయినా నీకే టలన్నయ్య ఉంటే నాకేపాట్లు తప్పేవి! నాతల్లి వెళ్ళి ఎన్నుడో అరిగి ఉండేది" అన్నాడు పరంధామయ్యగారు ఆ ప్రాయంగా శారద తల నిమురుతూ.

కొన్నిక్షణాలు మిగ్గురి మధ్య మౌనం ఆవరించింది ఎవరికి వారు ఆలోచనలో మునిగిపోయారు. ఆలోచనలు వేరు, కాని గమ్యం ఒక్కటే. ముందుగా తేరుకున్న శారద వాతావరణం తేలికపరుస్తూ.

"అత్తయ్య కులాసాగా ఉందా రామం" అంటూ ప్రశ్నించింది. "అత్తలనే", అంటూ పరంధామయ్యగారి వైపుతిరిగి "నద మామయ్యా" "నాక్కూడా కొద్దిగా పనుంది. నిన్ను స్కూలు దగ్గర దింపి నేను వెళ్తాను" అన్నాడు రామం.

"ఉండు రామం కాఫీతాగి వెళ్ళవు గాని" అంటూ లోనికి వెళ్ళింది శారద.

మౌనంగా శారద తెచ్చిన కాఫీ తాగి బయట పడ్డారిద్దరూ. అరడుగుల ఎత్తు మనిషి, విదికల్పించిన విచిత్ర పరిణామాలకు గురై క్రుంగిపోయి రామాన్ని ఆధారంగా చేసుకొని నడుస్తూన్న తండ్రినిచూసి కళ్ళలోనీళ్ళు సుళ్ళు తిరుగుతుండగా బాధగా నిట్టూర్చి లోనికి వెళ్ళిపోయింది శారద.

* * *

"నేను వెళ్తాను మామయ్యా! వస్తే పోగానే ఇంటికి వెళ్ళిపో" అంటూ పరంధామయ్యగారిని స్కూలుబస్సు వద్ద వదలి పెట్టి వెళ్ళిపోయాడు రామం.

"నమస్కారం సార్" తనపై అభిమానంగల విద్యార్థిని గుర్తించి. "నువ్వా బాబూ! బాగా చదువుతున్నావా?" అప్యాయంగా అడిగాడు.

"అవు బాగానే చదువుతున్నానుసార్! క్లాసుంది వెళ్లాలిసార్" అంటూ వెళ్ళిపోయాడా విద్యార్థి.

మెల్లిగా అడుగులో అడుగు వేసుకొంటూ ఆఫీసు గదివైపుకు నడిచారు పరంధామయ్యగారు.

అంతా ఎవరి పోరతిలో వారున్నారు. ఎవ్వరూ ఆయన గురించి పట్టించుకోలేదు

"ప్రిన్సిపాల్ గారు న్నారా నారాయణా" ఆఫీసు రూములోకి వస్తున్న హ్యూగ్‌ని చూసి ప్రశ్నించాడు.

"మీరా బాబూ! దాగున్నారా? పెద్దయ్యగారు ఉన్నారు బాబూ" అంటూ లోపలికి నడిచాడు నారాయణ.

"అమ్మయ్యా! అయితే పర్వాలేదు. ఆయన దగ్గర ఏపనైనా ఉన్నదేమో చూసి చెప్పు నారాయణా" అంటూ కుర్చీలో కూర్చున్నారాయన.

పావుగంట గడిచింది. లోపలికివెళ్ళిన నారాయణ కాడ లేదు. "ఇంతకూ వాడు చెప్పాడో లేదో" అనుకుంటూ అంగోళన పడుతున్నారు పరంధామయ్యగారు. మరోపావుగంట తరువాత నారాయణ వచ్చాడు.

"అయ్యగారొక్కరే ఉన్నారుబాబూ! వెళ్ళండి" అంటూ చెప్పివెళ్ళాడు.

మెల్లగా కర్రను ఆధారంగాతీసుకొని లేచాడు పరంధామయ్యగారు.

* * *

"నమస్కారంసార్" స్వింగ్‌డోర్స్ తెరుచుకొని లోనికి అడుగు పెడుతున్న పరంధామయ్యగారిని చూసి విస్మయంగా ప్రతినమస్కారం చేసాడు ప్రిన్సిపాల్.

"నా ప్రాపిడెంట్ ఫండ్ విషయం ఈరోజు తేల్చాస్తానన్నారు కదండీ" అన్నాడు. ఎంతసేపటికీ ఆయనమాట్లాడక పోయేసరికి నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ పరంధామయ్యగారు.

"అస్వస్థత మాత్రాన పనులవుతాయనుకోకండి ఎన్ని గొడవలు! అంతకాందర పడితే ఎలాగండీ! టనెలరోజులు ఓపిక పట్టండి" అన్నాడు విసుగ్గా కళ్ళజోడు సైకెలోస్తూ ప్రిన్సిపాల్.

"రిటైర్ అయి మూడు సంవత్సరాలయింది. ఇంకా ప్రావిడెంట్ ఫండ్ రాలేదేమిటంటే తొందర పడుతున్నా వంటారేమిటండీ. పైగా నెలరోజుల తరువాత రమ్మంటారా! అయినా ఈ నెలాఖరున నాకాతుడు వెళ్ళిపోవ్వనుకుంటుంటాడా. ఇప్పటికాలమరిస్తారన్న ధైర్యంతో ఉన్నాను. ఇప్పుడుకాదంటే ఎలాగసార్" కోపాన్ని దిగమింగుతూ ప్రాధేయ పూర్వకంగా అడిగాడు పరంధామయ్య.

"అదేమిటి పరంధామయ్యగారూ! నేనేదో ఇప్పటికిందా అనేసట్టు మాట్లాడుతారు. నన్నెలండి పిలవబడినంత తొందరలో కాంక్షన్ అయేటట్టు చూస్తాను. ఓవారం తర్వాత కనబడండి." అయనఅసహనాన్ని గమనించి సమాధానపరుచుకొంటూ చెప్పాడిగా నారాయణ.

"అయ్యా! చూస్తాడు పరిహోయాడు" అంటూ అంటూనా ఆయన చుట్టూచేరాడు

పరంధామయ్యగారి కోసం మంచి సీట్ తీసుకొని వస్తున్న నారాయణ "అయ్యా అయ్యగారి కేపయింది" అంటూ పరిగెత్తాడు. సుబ్బారావు గబగబా ఆ సీట్ తీసుకొని పరంధామయ్యగారి ముఖం మీద చల్లాడు. సంగతి తెలుసుకొని నారాయణ డాక్టరు దగ్గరకు పరిగెత్తాడు.

అప్పటికే ఆ కోలాహలంతో అందరూ క్లాసులలోనుండి బయటికి వచ్చారు పిల్లలందరూ గగ్గోలుగా అరవడం మొదలుపెట్టారు. ప్రిన్సిపాల్ బయటికి వచ్చాడు. విషయం తెలుసుకొని "స్కూలులో ఏమిటీ న్యూసెన్సు" తీసుకెళ్ళి గెస్ట్‌రూములో పడుకోబెట్టండి" అని అందరూ క్లాసులోని కెళ్ళండంటూ పిల్లల్ని హెచ్చరించి వెళ్ళిపోయాడు.

"అబ్బ ఎంత కర్కోటకుడు" అనుకున్నారందరూ. పరంధామయ్యగారు మెల్లగా కళ్ళు తెరచాడు "మాస్టారూ నేనే మాస్టారూ" అంటూ పలకరించాడు సుబ్బారావు.

అదేం పట్టించుకోకుండా "అమ్మా శారదా! నీ పెళ్ళి ఎలా చేయనమ్మా! చేతిలో చిల్లిగవ్వలేదు. ఆ ప్రిన్సిపాల్ నన్నిలా మానం చేస్తాడనుకోలేదు. నీపెళ్ళి చూసుకొని పోతానను కున్నానా. అమ్మా శారదా" అంటూ తనలోతానే

(మిగతా IVవ పేజీలో)

రచయితలకు గమనిక

"ఆంధ్రభూమి" వివిధ వ్యాసాలలో ప్రచురణార్థం పంపే కథలు, వ్యాసాలు, కవితలు మొదలైనవన్నీ సాధ్యమైనంత చిన్నవిగా ఉండాలి. కథలు ఎనిమిది అరపాటులకు, వ్యాసాలు ఆరు అరపాటులకు మించకుండా ఉంటే మంచిది. పేజీకి ఒకవైపే వ్రాయాలి. రచయితలు ఇవి పాటించి మాతో సహకరిస్తారని విశ్వసిస్తున్నాము.

—ఎడిటర్

జంటనగరాల 'బస్సు!'

బస్సుకోసము గంటలు గంటలయిన
ఉస్సురనుచును "స్టాండు"లో నుండవలయు
ఖాళీసగరాన చొరకదు "బస్సు" ఎప్పుడు,
జంటనగరాల వెంట ప్రియ్యురుడు తంట !!

* * *

పట్టు నెప్పుడో బస్సు ఓ పక్షమునకు !
నూది పోవను స్థలమైన చూడ లేదు
ఎక్కువారల దిగువారు ఎక్కిరింప
దిక్కుమాలినబస్సువీ దిక్కుమోడు !!

* * *

ఊరు-ఊరికి బస్సులున్నవి మరి యున్నా
చార్జిచూడబోవ "ఛార్జు" పనుము !
దరులు తగ్గెనిష్ట-దర్శంబు బరిగెను !!
కాన "తగ్గెనన్న" కరవు నిలిచె !!

* * *

కడుపు కాటవాలు కాపురాలుండవు !
రేపొ, మాపొ మంచి రేపు వచ్చు !!
కాన జనులు 'రేపు' కాంక్షలో వుందారి !
గడిచినట్టి దినమె-పునము జగతి !!

* * *

జంటనగరాల బస్సెక్కు తంటనమ్ము
ద్వారపాలకులను 'గంట్లు' దూరవలయు !
తోటివారికి 'కష్టమ్మె'-తోపదేమొ !
జంటనగరాల బస్సు ! నీ వెంట పడగ !

—శ్రీనివాస కాశ్యప

డి. వి. యస్. వారి "గీత సంగీత"లో జయసుధ

తెలుపునలుపుసినిమాస్కోపుచిత్రం విద్యార్థుల గురించి

'దేవతలారా దీవించండి' ప్రారంభం డాక్యుమెంటరీ

దక్షిణ భారత చలనచిత్ర చరిత్రలో రంగులేకుండా సినిమాస్కోపులో ఇప్పటికు నిర్మించబడ లేదు. జయభేరి అన్ప్ సిక్సర్ ఇప్పుడు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికు "దేవతలారా దీవించండి", కీనికి నటులు కొమ్మినేని శేషగిరిరావుగార్ల కథ్యం వహిస్తున్నారు.

దీనికి తెలుగులో రికార్డింగ్ ఏప్రిల్ 15 వ తేదీ జెమినీలో జరిగింది. "నాగుల చవితికి నాగేంద్రస్వామి. పుట్టనిండా పాలు పోసేయి అంత్రీ.తీరేలు లోకాలు చల్లగా చూస్తు, శాంతి సౌఖ్యాలతో మమ్మురావాలు" అన్న పాటతోనారంభమగు రచించిన పాటను పి. సుశీలపాడగా. సంగీత దర్శకుడు చక్రవర్తిగారు రికార్డు చేశారు.

తెలుగునాథ్, గిరిబాబు, చంద్రమోహన్, యం. రంగారావు, ఈశ్వరరావు హరిబాబు పద్మనాభం, సాక్షి, ప్రభ, రమాప్రభ, జయమాలిని, జేపీ పరపక్కి మురళీమోహన్ ముఖ్యపాత్రలను పోషిస్తున్న ఈ చిత్రం మాటింగ్ ఏప్రిల్ 28న ప్రారంభమైంది. మే 25 వరకూ ఇనిడోర్‌లో జరుగుతుంది.

కొమ్మినేని శేషగిరిరావు కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వం సమకూరుస్తున్న యీ చిత్రానికి బాలాజీ పాటల రచయిత, దేవరాజ్ ఛాయాగ్రహణం జర్నలిస్టుగా. రంగారావు శబ్దదర్శకుడిగా, కందస్వామి కూర్పరిగా పనిచేస్తున్నారు.

నిర్మాత వెంకటేశ్వరరావు, అన్నంగి నాగేశ్వరరావు. నిర్మాతలు జక. సత్యనారాయణరావు. వై. శేషగిరిరావు సహ నిర్మాతలు.

మరో కొత్త సంస్థ రమేష్ కంబైన్స్

నూతన చిత్ర నిర్మాణ సంస్థ రమేష్ కంబైన్స్ ప్రారంభోత్సవం ఈనెల 8న జరిగింది. అపోలో దాసా సంఘం స్పెషల్ ఆఫీసర్ శ్రీ వి. రామకృష్ణారావు ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి ప్రసిద్ధ రచయిత కె. ఆర్. కె. మోహన్ అధ్యక్షత వహించారు.

శ్రీ రమేష్ కంబైన్స్ వారు "సహజంలో ఒక స్త్రీ" అనే చిత్ర నిర్మాణాన్ని తలపెట్టారు. యువ నిర్మాత శ్రీ ఎం. ఆర్. రమేష్ రచించిన కథకు శ్రీ కె. ఆర్. కె మోహన్ సంభాషణలు సమకూర్చుతారు. ఈ చిత్రంలో అందరూ కొత్తవారే నటిస్తారు. 'మే' నెలలో చిత్ర నిర్మాణం ఉపక్రమించడానికి ఈ సంస్థవారు చురుకుగా సన్నాహాలు హడావుడి చేస్తున్నారు. యం. ఆర్. రమేష్, వి. రామయ్య ప్రధాన నిర్మాతలు.

చిత్రభూమి

ఫిలిమ్ కౌన్సిల్ ఏర్పాటు గురించి యోచిస్తున్నట్టు అద్వానీ వెల్లడి

చలనచిత్ర పరిశ్రమకు సమర్థవంతమైన నాయకత్వం వహించడానికి ఫ్రెస్ కౌన్సిల్ మాదిరిగా ఫిలిమ్ కౌన్సిల్‌ఒకటి నెలకొల్పి ఏర్పాటుచేయాలని యోచిస్తున్నట్టు కేంద్ర సమాచార ప్రసారశాఖమంత్రి శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ శుక్రవారంనాడు బొంబాయిలో ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

చలనచిత్ర పరిశ్రమపై అత్యవసర పరిస్థితిరాలంలో విధించిన నిర్బంధాలన్నీ తొలగించబడతాయని. పత్రికలపై ఇలాటి నిర్బంధాలే ఉండగా వాటినన్నిటిని తొలగించడం జరిగిందని అయన చెప్పారు.

చలనచిత్ర నిర్మాతలు వాణిజ్య అవసరాలకోసం సమాజంపట్ల తమ బాధ్యతను విస్మరించరాదని. అది జరిగితేనే ప్రభుత్వానికి జోక్యం చేసుకుందామన్న కోర్కె కలుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను ప్రతిబంధకాలు కల్పించే విధంగా వ్యవహరించదని హామీ ఇచ్చారు.

ఫిలిమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కృషిని అద్వానీ అభినందించారు. కార్పొరేషన్ ఆర్థిక సహాయసంస్థగా మాత్రమేగాక, ఉత్తమచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించే సంస్థగావ్యవహరించాలనిఅయనసూచించారు

"గీత-సంగీత" చిత్రం మేనెలవిడుదల

యం. డి. విజయకృష్ణ సమర్పణలో చింతా దాశరథిరెడ్డి. దాగంటి దాసయ్య నిర్మించిన "గీత-సంగీత" చిత్రం మేలో తారకరామా ద్వారా విడుదలవుతుంది.

కృష్ణంరాజు కథానాయకుడిగా నటించిన గీత-సంగీత చిత్రంలో జయప్రద అక్కచెల్లెళ్లుగా నటించారు. గుమ్మడి, కాంతారావు, అల్లురామలింగయ్య, సారథి బాబు, కొమ్మినేని, కస్తూరి రంగారావు, అంజలీదేవి, సుందరీబాయి, రమాప్రభ, ప్రవీణ ఇతర ముఖ్యపాత్రలు పోషించారు.

యం.యస్. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే దర్శకత్వం నిర్వహించిన యీ చిత్రానికి కమలాపాటి పాటలను, శంకర్-గణేష్ సంగీతాన్ని వి. యస్. ప్రకాష్ ఛాయను, భాస్కరరాజు కళను, బాలు కూర్పు

ఈ నెల 28న విడుదలవుతున్న సత్యచిత్ర వారి "అనుబంధాలు" సినిమాస్కోప్ ఈస్ట్‌మన్‌కలర్ చిత్రంలో ఎన్. టి. రామారావు, సత్యనారాయణ, జయప్రద, జయసుధ,

గుజరాత్‌లో నారంగ్ స్టూడియో

సుప్రసిద్ధనిర్మాత ఎన్. డి. నారంగ్ గుజరాత్‌లో ఒక ఫిలిమ్‌స్టూడియో నిర్మించబోతున్నారు. స్థలం పరిశీలనకోసం అయన ఇప్పుడు అక్కడ ఉన్నారు. ఈ స్టూడియోను మహారాష్ట్ర గుజరాత్ సరిహద్దులో నిర్మిస్తే బాంబాయి నిర్మాతలు కూడా వారుకోరినపుడు వీలుఉంటుందనిఅయన యోచిస్తున్నారు.

నారంగ్‌కు పూర్వం లాహోర్‌లో, తర్వాత కలకత్తాలోను స్టూడియోలుండేవి. అయన వద్ద మూడు కెమెరా యూనిట్లు ఉన్నాయి.

అరువు కథకు అపరూప 'కల్పన'

హిందీలో లోగడ వచ్చిన "ఆనామిక" అనే చిత్రానికి స్వల్పమార్పులతో దేనితో తెలుగులో చేసిన రూపకల్పనే "కల్పన" దీనిలో మంచి టీమ్‌వర్క్ ఉంది. పాత్ర పోషణలందరూ చక్కగా నటించారు ప్రధాన పాత్రలలో మురళీమోహన్ జయచిత్ర ప్రధాన సహాయపాత్రలో గుమ్మడీలక్ష్మి నటనలోలం ప్రదర్శించారు చిన్నబాబాయి లాయరు పాత్రలో సత్యనారాయణ ఆకట్టుకుంటాడు. బాలనటి రోజారమణి అనాథాశ్రమ పిల్లలతోటి ఎరిపించేసిన సామాన్య బాలనటుల నూటిగా ముద్దుగాడుతుంటే నటనలో చూసిన ప్రత్యేకత ఏమీలేదు. గిరిబాబు పలచపాత్ర పాత్రుడా నమపరిచే నడిచింది. రాజేంద్ర రావు దర్శకత్వ ప్రతిభ అడుగుడుగున ముద్రంగా వాలు చిత్రీకరణలో కనిపిస్తూనే ఉన్నది. అలాగే ప్రకాష్ ఛాయాగ్రహణ నైపుణ్యం కూడా. తెలుపు నలుపు చిత్రాలనిబాగా పన్నె తెచ్చారు.

చక్రవర్తి సంగీతం, నారాయణరెడ్డి గేయాలు సుందరరామ్మూర్తి. గోపి వ్రాసిన పాటల సాహిత్యం బాగుంది. కొన్ని పాటలు ఇదివరకే ప్రచారంలోకి వచ్చాయి అయితే చిత్రకథ మాత్రం తెలుగుతెరకు కొత్త కాదు. పరభాషనుండి అనువాదంకోబడిన స్థాయిది అనలుకాదు రెండు మిక్కలలో చెప్పాలంటే ఆసక్తికరం అయినవారిని సహాచేయడమే ఇతివృత్తం. తెలుగులోబాగ కలలన్నీ ఇవి. కథానాయక దాసుకుడి ఇంటికి చేరినతీరు. ఆ తర్వాత జరిగిన కథ మన్నెర్లో మారుకొనుగున్నట్టుగా నమ్మదగినదిగా కూర్చలేదు. కాని.బ్యాక్ పంటి చిత్రాలు అందించి నిర్మాత క్రాంతి కుమార్ నాదించుకొన్నస్థాయికి ఈ చిత్రం

తాలిరేయి గడిచింది వచ్చేనెల విడుదల

నృపన కంబైన్స్ బ్యానరుపై యం. గోపాలకృష్ణారెడ్డి నిర్మించిన "తాలిరేయి గడిచింది" చిత్రం మేలో ప్రాంతాలలో విడుదలౌతుంది.

పెళ్ళయిన మొదటిరాత్రి ప్రతిఇంట ఏదేదో జరిగిపోతుంటాయి. వింతలు, రచ్చలు చెలరేగుతున్నాయి. వాళ్ళకు కూడా తొలిరేయి వచ్చింది. అందులో కాయిందా పీట తమ తొలిరేయిని విన్నంగా గడిపారు. అలా విన్నంగా గడిపినవారి తొలిరేయి కథే "తాలిరేయి గడిచింది"

మురళీమోహన్, జయచిత్రప్రధానపాత్రలుగా నటించిన ఈ చిత్రంలో సత్యనారాయణ, అల్లురామలింగయ్య, మోహన్‌బాబు, మాడా, రజనీకాంత్, జయమాలిని ముఖ్య పాత్రధారులు.

కె. యస్. రామిరెడ్డి దర్శకత్వంలో తయారైన ఈ చిత్రానికి గణేష్‌పాత్రో మాటలను, సత్యం సంగీతాన్ని, రామచంద్రబాబు ఛాయను, భాస్కరరాజు కళను, యం.యస్. మణి కూర్పును నిర్వహించారు. ఈ చిత్రం బాలాపేరకు నెల్లూరు మండలంలో చిత్రీకరింపబడింది.

"గీత సంగీత"లో కృష్ణంరాజు, ప్రభ.

సమరం

సమరం ముగిసింది
పాండవులు గెల్చారో లేదోకాని
కౌరవులైతే వోడిపోయారు.
శ్రీకృష్ణుడు బూర్జువా
పక్షపాతి అంటారు
భవిష్యత్తు చెప్పాలి మరి—
ధర్మాధర్మాల సమరములో—
ధర్మం గెల్చిన మాట నిజమేనా—
సమత- అసమత యుద్ధానికి
నాంది అంటున్న మాటలను
ఏ కత్తితో కోస్తారు?—
పసవాసంలో—
పాండవులంతా ఒకటేకాని—
అంతకు ముందు?—
పంచపాండవులకు
ద్రౌపది ఒకరుకాదు.
ఐదు దారులలో
నడిచిన

పంచపాండవుల కళ్ళేలు
పట్టుకొన్న శ్రీకృష్ణుడికి
ప్రజలు కనిపిస్తున్నారా?
జనం కష్ట జనం కన్నీళ్ళను
చూస్తాయి.

రేపటి తరం
ఆకలి ముందు
భయం ముందు
తలవంచకూడదని
కలలు కంటున్నాయి.
యుద్ధం వెలిసినాక—
రాజధాని నగరాలలో
ఆనందపు పువ్వులు వెలసినా—

వస్త్రాల గడిచెల జనమంతా
పరాశా సభలో మునిగివున్నారు
వాళ్ళు లేచిన తర్వాత
ఇంకో యుద్ధం తప్పదుమరి!

—సి. హెచ్. మధు

(III వ పేజీ తరువాయి)

వాచు పీరవుతాయి అని హెచ్చరిస్తాయి, కుడిచెయ్యి చేసే దానం, ఎడమచెయ్యి ఎఱుగరాదు అనే సామెత దాన గొరవాన్ని, తనకోసమె బ్రతుకు అనేది అంతశ్చక్షువుల తనాన్ని, ఒడిలేనిచదువు వెంకడిలేని జీవితం అనేది రెండు ప్రాధాన్యాన్ని సాధారణమైన పని నిషేధిగా మార్చుటానికి తోడుంటాయి.

స్వార్థపరత్వం వివరణ

మనుషుల స్వార్థపరత్వాన్ని విమర్శించే లోకోక్తులు గూడా మనకు పుక్కలు మిక్కిలి. తప్పుచెప్పువారు తప్పుచెయ్యగలరు, గురిచెందనిగెంజ సామెత లిలాంటివి. కుండలోకూడు కుండలోనుండుపరె. పిల్లవాడు దుండుగ అవుతాడి అనేది కూడా యిలాంటిదే. కాస్తుని తింటే కొంచెమైనా కరుగుతుంది. సోపరి మనసు సైతానుపంటిది సామెతలు పాడుపరి తనాన్ని, అదరణను పోగొడేవి. మాటలు కోటలు దాటలాయి, చేతలు చిన్నవి అనేదీ యిట్టిదే. కాలంపోటుంది. కలిమిపోతుంది అనుకున్నవి, దీపం పుండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి. అనేవగూడ పాడు పరితనాన్ని, వేదాంత భావనను రంగరించి చెప్పినట్టివి. చెప్పుట కంటె చేయుట కష్టం, కట్టినయింటికి పంకర లెట్టేవాడు వెయ్యిమంది అనేవి మాదా అవధరణకు సిద్ధంచేసి మలిచిన వృత్తి ఏకోణాతాచెప్పాలి అనే సామెత ఆచరణలోని అడ్డంకులను అధిగమించాలని హెచ్చరిస్తుంది.

మాటల హెచ్చు

ఈ మహిళే మనిషిని అందలం ఎక్కించేదా, అరపాతాళానికి అణగద్రొక్కేదా కారణాలు అతని మాటలే. ఈమాటలే చాలామాటలు తేవడానికి హేతువులౌతాయి. ఈమాటల పోటును తెలిపే సామెతలివి; మాట్లాడి గరిస్తే పోట్లుపడేరు, నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది; అల్పవిద్యాంసుడే అడివిణకు పెద్ద, ఉత్త బుడుకు ఊపు లెక్కువ; కోపంగొప్పుకు ముప్పు, కాలు జారినా తీసుకోవచ్చు మాట జారితే తీసుకోలేము; నిండుకుండ తొణకదు. అనేవి తీక్షణగా అల్పు తెలుగువిద్వం "అనువున పలికిన యలుగులు సమయుగ బుద్ధులనుచు, సతిస్థిరులగు మనిషిని నాటిన మాటలు పిడుపెన్న యుపాయములను పెడలునె యదిపా" అన్నదాన్ని గుర్తుచేస్తాయి.

తెలుగు జీవితం వెల్లివిరిసే సామెతలు

"అతి సర్వత్ర వర్జయేత్" అనే సామాజిక పదవానికుపదలైన సామెతలు మనకు కోశాగారాలు. సరసము విరసము కొరవే, మితంతప్పితే అమృతం విషం, అనగ ననగ రాగం తనగ తినగ రోగం, తినగతినగ గారెలు తీపి అనేవిపై సూక్తికి ప్రతిపాదకాలు. సమబుద్ధిని వ్యక్తం చేసే సామెతలు: కాలకమ్ము రీతి గడిసిన వాడే గడిచి ప్రదిసినవాడు, కష్టాలకు స్రుంగరాదు, సుఖాలకు పొంగరాదు అనేవి. మనిషి ఆరోగ్యానికి, అవగాహనకు సంబంధించిన మరో ముఖ్యమైన వాడుక: త్రాగడానికి ముందు, వ్రాతకు వెనక్కు చూడాలి అనేది తొందర పాటును నివారించే మరో వినండైన తెలంగాణపు పలుకు, చెరపకురాచెడేవు, ఉరకకురా పడేవు.

ఆరోగ్యక క్రమయుక్త ప్రాధాన్యతను ఏకద పరచే మరోసామెత ఒక్క పంగనిది తీరు అచ్చిరాదు, ఇదే సందర్భంగా అధిక క్రమ, స్వల్ప పరిజ్ఞానాన్నగూడ కొందను ప్రవృత్తి పలుకను పట్టినట్లు అని సరిసించే సామెత వచ్చింది. లొక్క జీవితాలను తూర్పార బట్టే కొన్ని లోకోక్తులు, కోటి విద్యలు కూటికొరకే; కిటికిరాత, చిన్న పాముడైనా పెద్దకఱ్ఱలో కొట్టు, అందితే నిగ అందకపోతే కాళ్లు, ఆహారవ్యవహారాలపట్ల మొగమాటం పనికిరాదు, కక్రోశేషం, ముంగేషం పుండరాదు అనేవి వ్యవహార నీతిని గూడ చెప్పుతాయి.

సహిళల మనః ప్రవృత్తి

మన మహిళలప్రవృత్తి ప్రవృత్తులు విశ్లేషించి చూపే లోకోక్తులు చాలా వచ్చాయి. ఇల్లు యరడటం, అలు మర్చటం, ఇంటికళ్ళ ఇల్లాలే చెబుతుంది, అడది తిరిగి చెడుతుంది, అరిటాకుముల్లు పంటి సామెతలు తరుణుల నైర్మల్యాన్ని నిరూపించేవి. బంగలేని అత్తకు ఓపలేని కోడలు, అత్తలేని కోడలుత్తమురాలు. కోడలు తేరి, అత్త గుణవంతురాలు-అనే సామెతలు వారి జీవితాల కలతలను పరిహాసాస్పదంగా ప్రదర్శించేవి. అన్నం చొరవగాని ఆకిరం చొరవలేదు అనే నానుడి తీక్ష్ణతతైన అన్నం ప్రాముఖ్యంకన్నా ఆకిర ప్రాయమైన జ్ఞాన పైష్ట్యాన్నిద్వన్యాత్మకంగాతెలుపుతుంది. ఆకారం పుంటే శ్రీకారం పుండదు; దేహబలంకన్న మనోబలం మిన్న అనేవి గూడ బుద్ధిజీవుల జయాన్ని వివరించే సామెతలు.

మనభారతీయ వర్ణ వ్యవస్థ కూడా కొన్ని సామెతల వల్ల వెల్లితలలు వేసిందని చెప్పవచ్చు. కూటికి పేదయితే కులానికి పేదా అన్నమాట మనిషిలోని ఆత్మాభిమానాన్ని వెంటవానికి బదులుగా అహంకారాన్ని పెర్చింది. చేసిన పాపం చెబితే పోతుంది అనేమాట నేటికాలానికి వర్తించదు. ఇహగుణం స్వల్పమైన సమాజంలో చేసినపాపం బస్తుకొన్న మనిషి పెలిచేయ బడతాయి. జీవితాంతం పాపిగనే పరిగణింప బడతారు. కాబట్టి ఈసామెత ఏకకాలికం, ఏకదేశకం అవుతుంది. అనువుగానిచోట అధికుల మనరాదు అనేమాట ఒకఊరి కరణం మరోఊరికాకి అన్నమాటకు నాగరిక రూపం-"పిద్దాన్ సర్వత్ర పూజ్యతే" అన్నమాట అందరికీ వర్తించదు కదా! కాలాన్ని వ్యర్థం చేయడాన్ని వ్యతిరేకించే గతజల సేతు బంధనం, గొంగడిలో తింటూ వెంట్రుకలు లెక్కించు కోవడం వంటివి కూడ వున్నాయి. సుహృన ప్రతిష్ఠలను చీదరించుకునే గంజి త్రాగేవాడికి మీసాలెత్తే వాడొకడు అనేది పంచిమాట. మొక్కయి వంగనిది, మానై వంగుతుందా, అడ్డాలనాడు బిడ్డలుగాని గడ్డాలనాడు బిడ్డలా-అనేవి బాల్య జీవితాలకు సంబంధించిన భావనలు.

వ్యవహారదక్షత

మూరపు కొండలు నమలు, పొడుగింటి పుల్లమీద చుచి అనే క్రొత్తోక్తి వింత సామెతలకు పునరుక్తులు. విజాతీయ సంస్కృతి మానసపుత్రులను చెంపపెట్టు. కందకులేని దురద కత్తి పీటలేలా అనేదిజోలిమాలిన పనికి పోరాదని పలుకుతుంది, 'యధార్థవాది లోకవిరోధి' అనే సూక్తికి భావనువాదం. ఉన్నమాటంటే ఉలుకెక్కువ అనే చక్కని లోకోక్తి "సుకృతీ గతయః పాపవిరాయః" అనే సూక్తికి కాకిలయలు తలకాలమంటే దానికన్నా హంసలయ అరుచెలుంటు అనేది సమాన్యార్థకం. "జ్ఞానసహితా పనువిస్సమానా: "అన్న సంస్కృతోక్తికి మనిషికొకమాట-గొర్రెకోడెబ్బ" అని సంస్కరణవాక్కు. గోడలో పోయి దానికి గొడ్డలితో దుండుకు అనేలోకోక్తి తక్కువ గారి పస్తు వ్యసనాలలోని దండంపు పరుసదనాన్ని గుర్తుకు తెస్తుంది. కామెర్ల రోగికి ప్రపంచం పచ్చన అనే సామెత "కామాతురాణాం న భయంనలజ్జా" అనే పలుకుకు మానసికి పుత్రిక. కలిగిన వారికందరూచుట్టాలే అనేది నీతిలేని లోకరీతిని వికట పరుస్తుంది. అందుకే నిరిత మాటాలొద్దేవాడు వివేక హీనుడైనాడు నేటి రోజులలో. చిత్తం శివుని మీద భక్తి చెప్పులమీద అనేది కుహన భక్తులకు సంస్కారాలకు చెప్పుచెల్లు ఈ రకంగా మన సామెత బహుముఖీన కత్వం, వైవిధ్యం సర్వవిధాలా గోచరిస్తుంది.

పురాణగాథలు మూలం

భారతీయ కావ్యేతిహాసాలపట్ల మొదటినుండి మనవారికి మక్కువ మెక్కువ. వారిలోని హరిశ్చంద్రుడు, నక్షత్రకుడు, ఉత్తర కుమారుడు, బృహన్నల, శకుని, పరూచినివంటి పాత్రలు తెలుగువారి నేత్రాలముందు నేటికీ నృత్యం చేస్తుంటాయి. మన నడవడులలో, మనగడలలో మహిమ గల మచ్చలు వేస్తుంటాయి. అలాగే కావ్య సందర్భోచితాలైన సామెతలు గూడా ప్రాసంగికరూపం తెలుగు జీవితంలో ముడిపడిపున్నాయి. అవులు మలిసిన వాడే ఆచ్చనుడు, ఇంటిగుట్టు లంకకు రట్టు, శిల్పసౌందర్యం కాలకాల్యం గంధర్వులే తీర్చారు-ఈ రీతివృత్తాంతాలు దృష్టాంతాలుకాగా "పనిత తావలిచి వచ్చిన, చుక్కసగాడె యేరికిన్," కలకంఠి కంటకస్నిగ్ధరొలికిన నిరియింట నిలువనొల్లదు" వంటి పద్యపాదాలకు పాదలే జాతీయమైన సామెతల స్వరూపాలైనాయి.

మన తెలుగువారి జాతీయతను, సంస్కృతిని జ్యోతిర్మయము గావించు చున్నయట్టి నిర్మలాకాశ నక్షత్రమాలిక వంటి సామెతలనెన్నింటినుటంకించినా, కొండలద్దంలో చూపే ప్రయత్నమే అవుతుంది.

మన తెలుగు సామెతలు తెలుగువారి నరాలలో జీర్ణమై, మనకు సత్యశివసుందర సమన్వితమైన, పండిత పామర జనరంజకమైన వాఙ్మయంగా నాటినుండి నేటివరకు మన మనసులను సంపర్శరుతం చేస్తున్నాయి. ఇవన్నీ మహితభావన త్రివేణులై, అతిరహస్యం కావాలని ఆశిద్దాం. అప్పుడే మన మానసికాభ్యున్నతికి రాచబాట కూపొందుతుంది.

"కాలేజి గర్ల్" ఇంచుమించు సిద్ధం

దర్శకనిర్మాత ఎన్. డి. నారంగ్ యువ ప్రేమకథా చిత్రం "కాలేజి గర్ల్" దాదాపు సిద్ధమైంది. బొంబాయిలో, పరిసరాలలో ఈ చిత్రానికి ఈ మధ్య 15 రోజుల నిర్విరామ షూటింగ్ జరిపారు. అమ్మాయిల చుట్టు, దానిచుట్టు ఎదురయ్యే సమస్యలు ఇబ్బందులు వాటి పరిష్కారాల గురించి చర్చించే ఈ చిత్రంలో సచిన్ కుంబలూ ముఖ్యపాత్రధారులు, రీటాభాదురి డాక్టర్ శ్రీరామ్‌లాగు, ఇమాక్యులేట్, జైంతాల్. హీనాకౌసర్ ముఖ్య సహాయపాత్రధారులు. శశిభూషణ్ స్క్రీన్‌ప్లే హెచ్. ఎ. రాహి సంభాషణలు వ్రాశారు. శాంతిలాల్‌సోని దర్శకుడు, దిప్పిలాహరి సంగీత దర్శకుడు.

సచిన్, బిందియాలు ముఖ్యపాత్రధారులుగా నారంగ్ మరో హిందీ. గుజరాత్ ద్విభాషా చిత్రాన్ని త్వరలో ప్రారంభించనున్నారు.

"చరిత్రహీనులు" అనే పేరు ఖాయం

శ్రీ చరణ్ చిత్ర నిలయం క్రింద సి. గంగాధర్, డి. రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి చరిత్రహీనులు అన్న పేరుసుఖాయం చేశారు.

తల్లితండ్రులెవరో తెలియని ముగ్గురు అనాథపిల్లలను చరిత్రహీనులుగా పరిహసిస్తుంటుంది సమాజం. ఆ పరిహాసం ఆ పసిహృదయాలలో పట్టుదలను పెంచి, చివరకు మేటి చరిత్రహీనులను కాదు అని రుజువుచేస్తారు.

చంద్రమోహన్, సత్యనారాయణ, రావు గోపాలరావు, కాంతారావు, ప్రభ, జయలక్ష్మి దీప, రాజేశ్వరి, మాస్టర్‌రాజు, జేపీ పరపక్కి ముఖ్యపాత్రలను పోషిస్తున్న యీ చిత్రం ఏప్రిల్ నెలలో జరిగిన 15 రోజుల షెడ్యూల్‌లో పరిపూర్ణం పూర్తయింది. మేలో జరిగే మరో 15 రోజుల షెడ్యూల్‌లో చిత్రం పూర్తవుతుంది.

కె. బాపయ్య స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో తయారయ్యే యీ చిత్రానికి పద్మావతి గంగాధరరావు మాటలను, చక్రవర్తి స్వరాలను వి. భాస్కరరావు ఛాయను, జి.పి. సుబ్బారావు కళను, నరసింహారావు కూర్పును నిర్వహిస్తున్నారు.

పంజాబ్‌లో స్టూడియో

పంజాబ్, హరియానా, చండీగఢ్‌లో తొలి స్టూడియో నిర్మించారు. ఈ స్టూడియోలో "ధ్యాన భగత్" అనే ద్విభాషా చిత్రాన్ని తాన్ నిర్మిస్తారు.

కాకినాడలో "....పదనిసలు"

ప్రేమ్స్ కంబైన్స్ "ప్రయాణంలో పదనిసలు" కోసం ఏప్రిల్ 13వ తేదీ ఏ.వి.యం.లో పాట రికార్డింగ్ జరిగింది.

డాక్టర్ వి. నారాయణరెడ్డి వ్రాసిన "పైరగాలి వయసు పదహారే.ఎవుడూ పదహారే చందమామ సొగసు అలకారే.ఎవుడూ అలకారే" అనే పాటను వి. సుశీల, రామకృష్ణపాడగా సంగీత దర్శకుడు శంకర్-గణేష్ రికార్డుచేశారు. ఈ రికార్డింగ్ ముహూర్తానికి పరిశ్రమప్రముఖులు, ప్రముఖ నటులు అప్తులు, ఆత్మీయులు విచ్చేసినిర్మాతలను అభినందించారు.

రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, రావుగోపాలరావు, రాజబాబు, పద్మనాభం, నరసింహరాజు, కాకరాల అప్పారావు జయచిత్ర మాధవి జయమాలిని, కల్పనా రాయ్, విజయవాడ ముఖ్యపాత్రలను పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఏప్రిల్ 28న కాకినాడలో ప్రారంభమైంది. ఒకేషెడ్యూల్లో చిత్రం పూర్తవుతుంది.

యం.యస్. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రానికి బండ్రాల పాటలను, శంకర్-గణేష్ సంగీతాన్ని, వి. యస్. ప్రకాష్ ఛాయను, భాస్కరరాజు కళను, బాలు కూర్పును నిర్వహిస్తున్నారు.

అల్జీరియా చలనచిత్రోత్సవం

ఢిల్లీలో వారంరోజులపాటు జరిగే అల్జీరియన్ చలనచిత్రోత్సవానికి రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ బుధవారం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

చలనచిత్రాల మార్పిడిద్వారా ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు, సాంస్కృతిక సంబంధాలు మెరుగు కాగల్గుతాయని అయన అన్నారు.

ఇటీవల భారతీయ చలనచిత్రాలకు అల్జీరియా మంచి ఆదరణ లభిస్తున్నట్టు అయన చెప్పారు.

నాసిక్ బాట్‌డోర్

భారీ తారాగణంగల వర్ణచిత్రం "రాధ కనయా" బాట్‌డోర్ షెడ్యూల్ 12 రోజుల పాటు నాసిక్ పరిసరాలలో జరిగింది. ఇదే షెడ్యూలులో బొంబాయిలో హిందీ కొన్ని దృశ్యాలు చిత్రీకరించారు. ఈ చిత్రానికి బాలీ దర్శకుడు దోసర్ ఓమ్ సంగీత దర్శకులు.

లోకం తీరే ఇంత

(III వ పేజీ తరువాయి)

గొణుకుంటుంన్నాడాయన.

"మాష్టారు మనేం పర్వాలేదు మాస్టారు! మీ అమ్మాయి పెళ్ళి తప్పకుండా జరుగుతుంది" అంటూ ఓదార్చబోయాడు.

కాని సరళలు కక్కుతూ గొణుక్కుంటున్న పరంధామయ్య గారిని చూసి అదిరిపడ్డా.

"అమ్మా శారదా" "పిపెళ్ళి" సరళలు అడికపడుతుంటే మాట పూర్తి చేయలేక తలవాల్చాడాయన.

"సారీ నేనేం చేయలేను అంతా అయిపోయింది" అంటూ అప్పుడేవచ్చిన డాక్టరు పరంధామయ్యగారిని చూసి మెడుదిరిగాడు.

టీచర్లందరూ అవేళంగా ప్రిన్సిపాల్ దగ్గరకు బయలుదేరారు. పిల్లలందరు "మాస్టర్‌కీజై" ప్రిన్సిపాల్ వెనకవెనక" అని అరవసాగారు. అప్పుడే పెళ్ళివచ్చి కాక పరంధామయ్యగారిని తీసుకొని పెద్దాపని వచ్చిన రామం ఆదృశ్యాన్ని చూసి స్తంభించి పోయాడు.

* * *

నాలుగురోజులు గడిచాయి. సుబ్బారావుగారు పై అధికారులకు పెట్టుకొన్న అప్లికేషన్ పరిశీలించబడి మేనేజ్‌మెంట్ పై తగిన చర్యలు తీసుకోబడ్డాయి. స్కూలు కిచ్చిన పండ్స్ వాడుకున్నందుకు, ఒక సహోద్యోగి పట్ల అతనంగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్‌ను తొలగించారు. రెండు రోజులలో టీచర్లకు జీతాలు అందచేస్తామని స్కూలుకు సక్రమంగా హాజరు కావలసిందిని అధికారులు తెలియచేసారు. వాతావరణంలో ఉద్రేకం తగ్గింది.

రెండురోజుల తర్వాత మాస్టార్లు కబురుపెట్టగా వెళ్ళి పరంధామయ్య గారి ప్రావిడెంటుఫండు తీసుకున్నారు రామం.

ఆఫీసురూములో పట్టెడండనేసికున్న మాస్టారుగారి ఫోటో చూచేసరికి అతని కళ్ళలో నీళ్ళు ఉబికాయి.

"చూడు మామయ్యా" "ప్రావిడెంటు ఫండు డబ్బు వచ్చింది. దీనికోసం రోజూ తిరిగేవాడివి, గదా మామయ్యా. శారద పెళ్ళికి తిరిగినన్నిరోజులూ పీకి డబ్బు ఇవ్వలేకపోయారు. నువ్వే లేనపుడు ఈ డబ్బు ఎందుకు మామయ్యా! "అంటూ దాచుకున్నారు రామం.

"తమరో రామం! మాస్టారు ఆత్మకు శాంతి కలిగేటట్టుగా వారి అమ్మాయి పెళ్ళి మేం జరిపిస్తాం" అంటూ ఓదార్చబోయారు. ఆయన పల్లనే సంకల్పం తరువాత శారద జీతాలు అందుకో గలిగామని భావించిన టీచర్లు

"మీకు అవసరం లేదండీ! అసందర్భం తప్పిపోయింది. చూసారా మామయ్యా! నీవులేకపోతే ఎలాగుండని సహాయం చేస్తామంటున్నారో. అంతే మామయ్యా ఈలోకం తీరే ఇంత. ఈ మనుషులింతే మామయ్యా" అంటూ పరంధామయ్యగారి ఫొటో కేసిచూసాడు రామం.

కన్నీటి పొరల మధ్య మసగ్గా దీపంగా అనిపించే చూస్తున్నట్టుగా కన్నీరు తుడుచుకొని శారద గుర్తుపెట్టి కన్నీరు తుడుచుకొని గబగబ అడుగులువేసాడు రామం.